భవిష్యత్తు సాంకేతికతల్లో

ప్రపంచానికి భారత్ దిశానిర్దేశం చేయాలి

పరిశోధనలు, ఆవిష్కరణల్లో ధైర్యంగా ముందడుగు వేయాలి

ఏఐ, క్వాంటం భద్రతా పరిష్కారాలపై దృష్టి పెట్టాలి

పరిశోధన, అభివృద్ధికి ఏడాదిలో రూ.24 వేల కోట్ల పెట్టుబడులు

ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్‌లో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 27: భవిష్యత్తు సాంకేతికతలను అందిపుచ్చుకోవడమే కాకుండా, వాటి అభివృద్ధిలో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. పరిశోధనలు, ఆవిష్కరణల్లో ధైర్యంగా ముందడుగు వేస్తూ, దేశ అవసరాలతోపాటు ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు చూపే సాంకేతికతలను అభివృద్ధి చేయాలని సూచించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ఈఎస్‌టీఐసీ) – 2026లో ఆయన ప్రసంగించారు. గతంలో ప్రపంచంలో అభివృద్ధి చెందిన సాంకేతికతలను భారత్ కొంతకాలం తర్వాత స్వీకరించేదని మోడీ గుర్తుచేశారు. ఇప్పుడు కొత్త ఆలోచనలు, ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు సాగుతోందని చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ) సాధారణ పనులను వేగంగా పూర్తి చేయగలిగినా, అది స్వతంత్ర ఆలోచనలను పరిమితం చేయకూడదని స్పష్టం చేశారు. పరిశోధకులు ఆదా చేసిన సమయాన్ని కొత్త ప్రయోగాలు, క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి వినియోగించాలని సూచించారు. ఏఐ యుగంలో ఆర్థిక వ్యవస్థలు, జాతీయ భద్రతకు సైబర్ ముప్పులు పెరుగుతున్నాయని మోడీ హెచ్చరించారు. కీలక వ్యవస్థల రక్షణకు ఏఐ ఆధారిత, క్వాంటం సాంకేతికతలతో కూడిన భద్రతా పరిష్కారాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి బలాన్నిచ్చే సాంకేతికతలు మానవాళి సమస్యల పరిష్కారానికీ ఉపయోగపడాలని పేర్కొన్నారు. అణుశక్తి, అంతరిక్షం, సెమీకండక్టర్లు, బ్యాటరీ నిల్వ సాంకేతికతల్లో భారత్ సాధిస్తున్న పురోగతిని ప్రస్తావించారు. అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణానికి పెద్దఎత్తున అణుశక్తి అవసరమని, అందుకే ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తమిళనాడులోని కల్పక్కంలో స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ కీలక దశకు చేరడం ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు.

పరిశోధనకు రూ.24 వేల కోట్లు

స్వదేశీ చిప్‌ల తొలి సరఫరాలు విదేశాలకు చేరుతున్నాయని, బ్యాటరీ నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు దేశీయ వనరులను వినియోగిస్తున్నామని మోడీ తెలిపారు. డిజిటల్ వ్యవస్థలు, స్వదేశీ 5జీ సాంకేతికత ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలకు పరిష్కారాలు అందించే సామర్థ్యం భారత్‌కు ఉందన్నారు. పరిశోధన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న ప్రయోగశాల సాంకేతికతల అభివృద్ధి కోసం గత ఏడాది ప్రభుత్వం కేటాయించిన రూ.12 వేల కోట్లకు సమానంగా ప్రైవేటు పెట్టుబడులు కూడా సమకూరాయని వెల్లడించారు. దీంతో పరిశోధన, అభివృద్ధి కోసం మొత్తం రూ.24 వేల కోట్ల కొత్త పెట్టుబడుల నిబద్ధత ఏర్పడిందని తెలిపారు. సాంకేతికత ఎంత అధునాతనమైనదనే దానికంటే, అది ఎన్ని సమస్యలను పరిష్కరిస్తుంది, ఎంతమంది జీవితాల్లో మార్పు తీసుకొస్తుందనేదే ముఖ్యమని మోడీ పేర్కొన్నారు.

మెట్రోకు అనుసంధానంగా పీఆర్‌టీఎస్

హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

హైదరాబాద్, అక్టోబర్ 27 (తెలుగుప్రభ): మెట్రో ప్రయాణికులకు చివరి మైలు కనెక్టివిటీని మెరుగుపరిచి, నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు హైదరాబాద్‌లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్) ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ వ్యవస్థను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో ప్రవేశపెట్టే అవకాశాలపై సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల అధ్యయనం పూర్తయింది. సీఎం ఆదేశాలతో ముందడుగు: మెట్రో స్టేషన్లు, అధిక జనసంచారం ఉండే ప్రాంతాల్లో రవాణా సమస్యలకు వినూత్న, పర్యావరణ హిత పరిష్కారాలను అన్వేషించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ అధ్యయనం చేపట్టినట్లు హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టుపై ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సూచనలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. హెచ్ఎంఆర్ఎల్, కన్సల్టెన్సీ సంస్థ ఎల్ఈఏ అసోసియేట్స్ సౌత్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఈ సమావేశాన్ని నిర్వహించాయి.

పీఆర్‌టీఎస్ ద్వారా మెట్రో స్టేషన్ల నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే మెట్రో ప్రయాణికుల సంఖ్య పెరగడంతో పాటు, వ్యక్తిగత వాహనాలు, ఇతర మధ్యంతర రవాణా సాధనాలపై ఆధారపడడం తగ్గి, రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడి కూడా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ పట్టణ రవాణా, మెట్రో సలహాదారు ఎన్‌వీఎస్ రెడ్డి ఈ ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు. మెట్రో స్టేషన్లకు, ప్రయాణికుల గమ్యస్థానాలకు మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేలా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

CAPITALINDIA Rediscover Business
క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయము: 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, డిస్ట్రిక్ట్ సెంటర్, రాజేంద్ర ప్లేస్, పటేల్ నగర్, న్యూ ఢిల్లీ, ఇండియా -110008.
ఓస్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదవబడుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి(లు) ల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా పైన తెల్పిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టగా **క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్**/ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకుని ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల నుండి క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన బకాయి మొత్తం మరియు రుణం తీరే వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములతో ఈ క్రింది తెల్పిన బకాయిలను వసూలు చేసుకొనుటకు సదరు ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో"** మరియు **"ఏదైతే ఎలా ఉందో అది అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్ ఆఖరు తేది మొ॥గు వివరములు ఈ క్రింద తెలియజేయడమైనది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ రుణ ఖాతా	డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, బయానా & ఇఎండి దాఖలుకు చివరి తేది	ఇ-వేలం తేది & సమయం
1. దీక్షిత గార్మెంట్స్ (ప్రొప్రయిటర్ ద్వారా) 2. శ్రీమతి పెంజర్ల సంధ్య భర్త శ్రీ వెండికోలు లక్ష్మీనారాయణ రెడ్డి 3. శ్రీ వెండికోలు లక్ష్మీనారాయణ రెడ్డి తండ్రి శ్రీ వీరారెడ్డి వెండికోలు రుణ ఖాతా నెం. NLNLAPHDB0030816	డిమాండ్ ప్రకటన తేది 17.11.2025 మరియు తేది 13/11/2025 నాటికి రూ. 77,50,992/- (డెబ్బై ఏడు లక్షల యాభై వేల తొమ్మిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ అదనం స్వాధీనతా తేది 29-01-2026 (లాంఛనప్రాయ స్వాధీనత)	రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి జడ్‌పిపి, సంగారెడ్డి ఎంపిపి, సంగారెడ్డి జిల్లా మరియు టౌన్ యొక్క సిటీ మునిసిపల్ పరిధి క్రింద పోతిరెడ్డిపల్లి, శ్రీనగర్ కాలనీ వద్ద సర్వే నెం.లు 252/ఎ లోని మొత్తం 144 చ.గజాలు లేదా 120.3 చ.మీ.లకు సమానమైన, విస్తీర్ణం 30 చ.గజాలు, ఓపెన్ ప్లాట్ నెం.ఎఫ్-17 మరియు విస్తీర్ణం 114 చ.గజాలు, ఖాళీ ప్లాట్ నెం.ఎఫ్-18 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పోరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం. ఎఫ్-17భాగం, తూర్పు: ప్లాట్ నెం.ఎఫ్-11 మరియు ఎఫ్-12/భాగం, పడమర: 30' వెడల్పు రోడ్డు.	రిజర్వు ధర: రూ.25,00,000/- (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) ఇఎండి మొత్తం రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) పెంపు విలువ రూ.25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) ఇఎండి డిపాజిట్ చేయుటకు చివరి తేది: 12/11/2026	తేది: 19/11/2026 సమయం: ఉ. 11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల వరకు (ప్రతి 5 నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)

సదరు ఇ-వేలం మెస్సర్స్ 4క్లోజర్ https://bankauctions.in ద్వారా ఆన్‌లైన్‌పై నిర్వహించబడును. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనల కొరకు మెస్సర్స్ 4క్లోజర్ (హెల్ప్ లైన్ నెం.లు ల్యాండ్ లైన్ - 040-23736405; 8142000061/2, info@bankauctions.in, శ్రీ నితేష్ పవార్, 8142000725, Nitesh@bankauctions.in, శ్రీ శైలేంద్ర కుమార్, 8142000030, shailendra@bankauctions.inకు సంప్రదించవచ్చును లేదా https://bankauctions.in లోని లింక్‌ను రిఫర్ చేయగలరు.
తదుపరి వివరముల కొరకు క్యాపిటల్ ఇండియన్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క శ్రీ సందీప్ కుమార్, సీనియర్ మేనేజర్, మొబైల్ నెం.7053016294, ఇమెయిల్ ఐడి: Sandeepk.kumar@capitalindia.com, మనోజ్ కుమార్ వికె, ఏరియా క్రెడిట్ మేనేజర్ - కలెక్షన్ మొబైల్ నెం. 7396621948, ఇమెయిల్ ఐడి: manojkumar.vk @capitalindia.com,
తేది: 28.10.2026 ప్రదేశం: హైదరాబాద్ (తెలంగాణ) సం/- అధీకృత అధికారి, క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్



భారత్, లిక్టెన్ స్టెయిన్ బంధం బలోపేతం

ప్రధాని మోడీతో ప్రిన్స్ అలోయిస్ విస్తృత చర్చలు

వాణిజ్యం, సాంకేతికత, నైపుణ్యాలకు ప్రాధాన్యం

ద్వంద్వ పన్నుల నివారణ ఒప్పందంపైనా చర్చ

న్యూఢిల్లీ, అక్టోబర్ 27: భారత్, లిక్టెన్ స్టెయిన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆ దేశ ప్రిన్స్ అలోయిస్ మంగళవారం విస్తృత చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, నైపుణ్యాల మార్పిడి సహా పలు రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించారు. తయారీ రంగం, ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, వ్యవసాయం, అంతరిక్షం, విద్య, నైపుణ్యాభివృద్ధి అంశాలపైనా చర్చించినట్లు విదేశాంగ శాఖ పశ్చిమ విభాగం కార్యదర్శి సిబి జార్జ్ తెలిపారు. ద్వంద్వ పన్నుల నివారణ ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని కూడా పరిశీలించినట్లు వెల్లడించారు. వాణిజ్యం, సాంకేతికత, ప్రతిభావంతులైన మానవ వనరులే (త్రీ టీస్) ఇరు దేశాల సహకారానికి కీలకమని పేర్కొన్నారు. లిక్టెన్ స్టెయిన్ ప్రిన్స్ అలోయిస్ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా భారత్‌కు వచ్చారు. ఆయన వెంట ప్రిన్సెస్ సోఫీ, ప్రముఖ పారిశ్రామికవేత్తల ప్రతినిధి బృందం ఉంది. భారత్ – యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టీఏ) మధ్య కుదిరిన వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టీఈపీఏ) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ ఒప్పందం కింద ఐస్‌లాండ్, లిక్టెన్ స్టెయిన్, నార్వే, స్విట్జర్లాండ్ దేశాలు వచ్చే 15 ఏళ్లలో భారత్‌లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ పర్యటన ఇరు దేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని సిబి జార్జ్ పేర్కొన్నారు. చర్చల్లో కుదిరిన అవగాహనలను ఆచరణాత్మక ప్రాజెక్టులు, భాగస్వామ్యాలుగా మార్చడంపై ఇక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అంతకుముందు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ప్రిన్స్ అలోయిస్‌తో భేటీ అయి ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయనకు లాంఛనప్రాయ స్వాగతం పలికారు.

విదేశీయుడైనంత మాత్రాన బెయిల్ నిరాకరించలేరు

దేశంలోకి చట్టబద్ధంగా వస్తే చర్యలు అవసరం లేదు

అక్రమ ప్రవేశాన్ని నిరూపించాల్సిన బాధ్యత దర్యాప్తు సంస్థదే

యూఏపీఏ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27: భారత్‌లోకి చట్టబద్ధంగా ప్రవేశించిన విదేశీయుడికి చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద బెయిల్ మంజూరు చేయడానికి నిషేధం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిందితుడు విదేశీయుడని నిరూపించడం ఒక్కటే బెయిల్ నిరాకరించడానికి సరిపోదని పేర్కొంది. అతడు తొలుత భారత్‌లోకి అక్రమంగా లేదా అనుమతి లేకుండా ప్రవేశించినట్లు కూడా నిరూపించాలని తెలిపింది. జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ విపుల్ ఎం. పంచోలీలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు తీర్పునిచ్చింది. ఉగ్రవాద కేసులో శ్రీలంక పౌరుడి బెయిల్‌ను రద్దు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను మద్రాస్ హైకోర్టు కొట్టివేయడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలును కొట్టివేసింది. సంబంధిత కేసులో నిందితుడు మొహమ్మద్ రిఫాస్ 2009లో చెల్లుబాటు అయ్యే వీసాతో భారత్‌లోకి ప్రవేశించినట్లు దర్యాప్తు సంస్థ రికార్డులే సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది. వీసా గడువు ముగిసిన తర్వాత అతడి నివాసం అక్రమంగా మారిందని, విదేశీయుల చట్టం కింద చర్యలు ప్రారంభించినట్లు తెలిపింది. అయితే, అతడి తొలిప్రవేశం అక్రమమని నిరూపించే ప్రాథమిక ఆధారాలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సమర్పించలేకపోయిందని పేర్కొంది. మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నాడనే ఆరోపణలపై రిఫాస్‌ను అరెస్టు చేశారు. 2018లో నిర్ణీత గడువులో ఛార్జిషీట్ దాఖలు చేయకపోవడంతో ట్రయల్ కోర్టు తొలుత ఆయనకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. అనంతరం శ్రీలంక పౌరసత్వాన్ని దాచిపెట్టారనే కారణంతో కేంద్రం బెయిల్ రద్దును కోరగా, ట్రయల్ కోర్టు ఆ మేరకు ఆదేశాలిచ్చింది. వాటిని మద్రాస్ హైకోర్టు 2023 డిసెంబరులో కొట్టివేసింది. బెయిల్ రద్దు చేసే అధికారం కోర్టులకు ఉన్నప్పటికీ, దాన్ని సహేతుకమైన కారణాలతో, జాగ్రత్తగా వినియోగించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదని స్పష్టం చేసింది.

రూ.30 కోట్ల సైబర్ మోసాన్ని పట్టించిన 'కుర్తీ ఆర్డర్'


విద్యార్థిని ఫిర్యాదుతో భారీ నెట్‌వర్క్ గుట్టురట్టు

ఆరుగురు అరెస్టు.. 25 బ్యాంకు ఖాతాల ద్వారా నగదు మళ్లింపు



న్యూఢిల్లీ, అక్టోబర్ 27: ఆన్‌లైన్‌లో కుర్తీ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థిని సైబర్ మోసగాళ్ల బారిన పడింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు రూ.30 కోట్లకు పైగా లావాదేవీలతో సంబంధం ఉన్న భారీ సైబర్ నేర నెట్‌వర్క్‌ను గుర్తించారు. ఈ కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఫాతిమా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ షాపింగ్ ఖాతా ప్రకటన చూసి కుర్తీని ఆర్డర్ చేసింది. వాట్సాప్‌లో పంపిన క్యూఆర్ కోడ్ ద్వారా తొలుత రూ.400 చెల్లించింది. అనంతరం పార్సిల్ డెలివరీ పేరుతో ఫోన్ చేసిన నిందితులు ఓటీపీని తీసుకున్నారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లిస్తే ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తామని నమ్మించి పలుమార్లు డబ్బులు బదిలీ చేయించారు. పార్సిల్ రాకపోవడం, నగదు తిరిగి అందకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన విద్యార్థిని జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నార్త్ జిల్లా సైబర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. విద్యార్థిని చెల్లించిన డబ్బు కెనరా బ్యాంకులోని ఓ ఖాతాకు చేరినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఖాతాతో సంబంధం ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు ఇచ్చిన సమాచారంతో మరో ఐదుగురిని అరెస్టు చేశారు. నిందితులు నకిలీ సంస్థలు, వ్యక్తుల పేర్లతో తెరిచిన 25 బ్యాంకు ఖాతాల ద్వారా సైబర్ మోసాలకు సంబంధించిన రూ.30 కోట్లకు పైగా నగదును మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వీరిపై వివిధ రాష్ట్రాల్లో 27 సైబర్ మోసాల ఫిర్యాదులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలించాల్సిందే



చెత్తకుప్పలతో ప్రజలకు అనారోగ్య సమస్యలు

రూ.3 వేల కోట్లతో శాశ్వత పరిష్కారం చూపాలి

తొలిరోజు పాదయాత్రలో ఎంపీ ఈటల రాజేందర్

ఎన్‌జీటీ ఆదేశాల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్, అక్టోబరు 27 (తెలుగుప్రభ): జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం నాలుగు రోజుల పాదయాత్ర ప్రారంభించారు. యెదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో పూజల అనంతరం మొదలైన ఈ యాత్ర 60 కిలోమీటర్లు సాగనుంది. ముందుగా యెదులాబాద్ చెరువును పరిశీలించిన ఈటల.. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే విష రసాయన ద్రవాలతో చెరువు కలుషితమై చేపలు చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీరు, విషవాయువులతో ప్రజలు కిడ్నీ, శ్వాసకోశ, చర్మవ్యాధుల బారిన పడుతున్నారని ఆరోపించారు. పశువుల ఆరోగ్యంపైనా ప్రభావం పడుతోందన్నారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఈ సమస్యపై సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో కేసులు వేసినా.. ముఖ్యమంత్రి అయ్యాక పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. హైదరాబాద్ నుంచి రోజుకు సుమారు 8,000 టన్నుల చెత్త జవహర్‌నగర్‌కు చేరుతోందని ఈటల తెలిపారు. రూ.3,000 కోట్లతో శాశ్వత పరిష్కారం సాధ్యమని, పర్యావరణహిత వ్యర్థాల నిర్వహణకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జనావాసాలకు దూరంగా నాలుగైదు డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

డంపింగ్ యార్డ్ తరలించే వరకు పోరాటం ఆగదు

పాదయాత్రకు సంఘీభావం తెలిపిన బీజేపీ నేత ఎన్. రామచందర్‌రావు మాట్లాడుతూ.. ఎన్‌జీటీ ఆదేశాల అమలుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ కాలుష్యం, దుర్వాసన తార్నాక, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిసరాలకూ వ్యాపిస్తోందన్నారు. ఢిల్లీలోని ఓఖ్లా వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్లాంట్ తరహాలో శాస్త్రీయ పద్ధతులను ఇక్కడ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ తరలించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కెనరా బ్యాంక్
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
పోలేపల్లి బ్రాంచ్
ఇం.నెం. 5-39, ప్రైమరీ స్కూల్ దగ్గర, పోలేపల్లి, మహబూబ్‌నగర్, తెలంగాణ 509302, సెల్ + 919652987525, 918712691152, మెయిల్ ఐడి: cb13423@canarabank.com
Ref: 13423/SALENOTICE/MUDAVATHMUTHYALI/26102026 తేది: 26.10.2026

అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టిన ఈ క్రింది తెలిపిన స్థిరాస్తులను కెనరా బ్యాంక్, **జడ్చర్ల బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి ద్వారా **నిర్మాణాత్మకంగా / భౌతికంగా** స్వాధీనం చేసుకుని రుణగ్రహీతలయిన **శ్రీమతి ముదావత్ ముత్యాలి భర్త మంగ్య నాయక్, ఇం.నెం. 3-240, జీ గుట్ట తండా, పోతిరెడ్డి పల్లి, మహబూబ్‌నగర్, తెలంగాణ- 509215** ల నుండి **కెనరా బ్యాంక్ పోలేపల్లి బ్రాంచ్ (13423)**కు చెందిన బకాయి మొత్తం **రూ. 17,55,914.69/- (పదిహేను లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల పధ్నాలుగు రూపాయలు మరియు అరవై తొమ్మిది పైసలు మాత్రమే)** ప్లస్ తేది 01.10.2026 లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలతో వసూలు చేసుకొనుటకు ఈ క్రింది తెల్పిన ఆస్తిని **ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలాగే** ప్రాతిపదికన **తేది 05.12.2026**న విక్రయించబడును.

వేలం తేది & సమయం: 05.12.2026 ఉ.12.30 గం.ల నుండి మ. 13.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతి దానికి 10 నిమిషాలకు ఒక్కసారి అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సొమ్మును 04.12.2026న రాత్రి 7.00 గం.లలోగా డిపాజిట్ చేయవలెను

ఆస్తి యొక్క వివరములు మరియు పూర్తి వివరణ: పోతిరెడ్డిపల్లి గ్రామం, తిమ్మాజీపేట మండలం, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలో గల సర్వే నెం. 137/ఇ/2/1 లో 847 చ.గ.లు (ఎ. 00.07 గుంటలు) మరియు సర్వే నెం. 137/ఇ/2 లో 968 చ.గ.లు (ఎ. 00.08 గుంటలు) లో గల భూమి (వ్యవసాయేతర భూమి) పై నిర్మించిన పౌల్ట్రీ షెడ్. సరిహద్దులు: **ఉత్తరం:** మీసాల వెంకటయ్య భూమి, **దక్షిణం:** ఇటిక్యాల బాలయ్య భూమి, **తూర్పు:** మహమ్మద్ బురాన్ భూమి, **పడమర:** జెట్టి చెన్నమ్మ భూమి. రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఓ నాగర్‌కర్నూల్ (డాక్యుమెంట్ నెం. 1255/2023), తేది: 09/03/2018 నాలా ఆర్డర్ (ప్రొసిడింగ్స్: 2200933797 మరియు 2201119964. సిఇఆర్ఎస్ఎఐ ఐడి: 400076039503, సిఇఆర్ఎస్ఎఐ ఐడి: 400107034169.

రిజర్వు ధర : రూ. 29,97,000/- బిడ్ గుణకాలు: రూ.10,000.00 /- ఇఎండి: రూ. 2,99,700/-

రుణముల వివరములు: కెనరా బ్యాంక్ పేరున ఇటీవలి రుణములు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలు కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన ఇ-వేలం లింక్‌ను రిఫర్ చేయగలరు లేదా మేనేజర్, పోలేపల్లి (13423), కెనరా బ్యాంక్, ఫోన్ నెం. +9652987525/ 8712691152 కు ఏదైనా పని దినమున కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
అమ్మకం ధరలో పైన తెల్పిన బ్యాలెన్స్‌ను (ధరావత్తు సొమ్ము కాకుండా) విజేత బిడ్డర్ ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా ఖాతా నెం. 209272434, కెనరా బ్యాంక్, పోలేపల్లి బ్రాంచ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: సిఎన్ఆర్‌బి0013423 ద్వారా జమచేయవలెను.
వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ వేలం ప్రదేశం: ఆన్‌లైన్.
వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు : మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (BAANKNET)
సంప్రదించు మొబైల్ నెం. 8291220220, ఇ-మెయిల్: support.BAANKNET@pasballiance.com వెబ్‌సైట్: www.baanknet.com
సదరు ఆస్తి తనిఖీ చేసుకొను తేది & సమయం: 05/11/2026 -04/12/2026 ఉ. 11.00 గం.ల నుండి మ. 3.00 గం.ల మధ్య
తేది: 26-10-2026 , ప్రదేశం: నాగర్‌కర్నూలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

IndiaShelter Home Loans
ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (ఇకమీదట "ది రూల్స్"గా వ్యవహరించబడతాయి) యొక్క రూల్ 8(6) తో చదువుకొనే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట "ది చట్టం"గా వ్యవహరించబడుతుంది) క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకపు ప్రకటన. సాధారణ ప్రజానీకము మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్ (లు) లేదా వారి చట్టబద్ధ వారసుడు (లు) లేదా ప్రతినిధి (లు) ఇంతకుముందు తెలియజేయునది ఏమనగా ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకమీదట హామీగల రుణదాతగా వ్యవహరించబడుతుంది) నకు తనఖా / ఛార్జ్ చేయబడిన ఈ దిగువ వివరించిన స్థిరాస్తి నమోదిత కార్యాలయం : ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరా వీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ వద్ద తన నమోదిత కార్యాలయం కలిగి ఉన్న హామీ గల రుణదాత యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినవి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల నుండి హామీ గల రుణదాతకు బకాయి మొత్తం రాబట్టుకొనుట కొరకు ఈ దిగువ తెల్పిన తేదీలలో "ఉన్నది ఉన్నట్లుగా" "ఏది ఉంటే అది" మరియు " ఎలా ఉంటే అలా" ప్రాతిపదికన విక్రయించబడతాయి. ఈ దిగువ తెల్పిన ప్రదేశం వద్ద అధీకృత అధికారిచే అమ్మకం జరుపబడుతుంది.

రుణ ఖాతా నెంబరు / ఏపి నెంబరు మరియు రుణగ్రహీత(ల) / సహ-రుణగ్రహీత (ల) గ్యారంటార్ (ల) పేరు	13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ	స్వాధీనత తేది మరియు రకం	రిజర్వు ధర
LASDVLLONS00000 5140977 / AP-10298677 , దిడ్డెల దేవమ్మ, దిడ్డెల పెద్దయ్య, దిడ్డెల ప్రశాంత్, దిడ్డెల ప్రవీణ్ కుమార్	18-మే-26/ రూ.790111/- బిడ్ పెంపు మొత్తం రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)	ఇ.నెం.5-40, (అసెస్‌మెంట్ నంబరు 341), విస్తీర్ణం 150 చదరపు గజాలు లేదా 125.41 చదరపు మీటర్లకు సమానం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 400 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు ఆర్‌సిసి స్లాబ్, తుర్కపల్లి గ్రామం, లెమామిడి గ్రామ పంచాయతీ, కేశంపేట మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం లోని యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: జంగయ్య ఇల్లు, తూర్పు: 10 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 12 అడుగుల వెడల్పు రోడ్డు.	14-సెప్టెంబర్-26, లాంఛనప్రాయ 20-అక్టోబర్-26 నాటికి మొత్తం బకాయి రూ. 840643/-	రూ.932540/- బయానా డిపాజిట్ (ఇఎండి) రూ.93254/-

ఇఎండి డిపాజిట్ ప్రదేశం:- శ్రీ కొరిమెర్ల వెంకట పెంచల కళ్యాణ్ కుమార్, 8885557405, డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరావీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ. వేలం ప్రదేశం: డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరారా వీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ.

రుణ ఖాతా నెంబరు / ఏపి నెంబరు మరియు రుణగ్రహీత(ల) / సహ-రుణగ్రహీత (ల) గ్యారంటార్ (ల) పేరు	13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ	స్వాధీనత తేది మరియు రకం	రిజర్వు ధర
LAMGVLLONS00000 5122771 / AP-10277419 , మాలోతు మారు మాలోతు రాగ్య	10-అక్టోబర్-26/ రూ.701575/- బిడ్ పెంపు మొత్తం రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)	డోర్ నెం 4-4/79, బ్లాక్ నెం 04, నివాస ప్రాంతం, కల్లేపల్లి రెవెన్యూ గ్రామం మరియు గ్రామం కల్లేపల్లి, నల్గొండ గ్రామ పంచాయతీ, దామరచర్ల మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ 508355	21-సెప్టెంబర్-26, లాంఛనప్రాయ 20-అక్టోబర్-26 నాటికి మొత్తం బకాయి రూ. 842916/-	రూ.860479/- బయానా డిపాజిట్ (ఇఎండి) రూ.86047/-

ఇఎండి డిపాజిట్ ప్రదేశం:- శ్రీ కొరిమెర్ల వెంకట పెంచల కళ్యాణ్ కుమార్, 8885557405, డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరావీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ. వేలం ప్రదేశం: డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరారా వీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ.

రుణ ఖాతా నెంబరు / ఏపి నెంబరు మరియు రుణగ్రహీత(ల) / సహ-రుణగ్రహీత (ల) గ్యారంటార్ (ల) పేరు	13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ	స్వాధీనత తేది మరియు రకం	రిజర్వు ధర
LADKSVLONS00000 5187549 / AP-10446869 , పల్లి సునీత పల్లి రమేష్	11-మే-26/ రూ.1175683/- బిడ్ పెంపు మొత్తం రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)	గ్రామ పంచాయతీ, డోర్ నం. 1-77, బ్లాక్ నం. 1, విస్తీర్ణం 240 చదరపు గజాలు= 201.6 చదరపు మీటర్లు, ఆర్.సి.సి.రూఫ్‌తో ప్లింత్ ఏరియా 810 చదరపు అడుగులు, పాల్తి తండా హెచ్/ఓ పర్వేదుల గ్రామం,పెద్దవూర మండలం, నల్గొండ జిల్లా లోనియావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పాలతి బాజు ఇల్లు, దక్షిణం: పాలతి గణేష్ ఇల్లు, పడమర: సి.సి.రోడ్డు, తూర్పు: పాల్తి బాజుకు చెందిన భూమి.	16-సెప్టెంబర్-26, లాంఛనప్రాయ 20-అక్టోబర్-26 నాటికి మొత్తం బకాయి రూ. 1238564/-	రూ.1974728/- బయానా డిపాజిట్ (ఇఎండి) రూ.197472/-

ఇఎండి డిపాజిట్ ప్రదేశం:- శ్రీ కొరిమెర్ల వెంకట పెంచల కళ్యాణ్ కుమార్, 8885557405, డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరావీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ. వేలం ప్రదేశం: డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరారా వీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ.

రుణ ఖాతా నెంబరు / ఏపి నెంబరు మరియు రుణగ్రహీత(ల) / సహ-రుణగ్రహీత (ల) గ్యారంటార్ (ల) పేరు	13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ	స్వాధీనత తేది మరియు రకం	రిజర్వు ధర
HLSDSVLONS00000 5188013 / AP-10449626 , మూడావత్ వసంత మూడావత్ కుమార్	11-జూన్-26/ రూ.1112415/- బిడ్ పెంపు మొత్తం రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)	ఎస్ఆర్ఓ మహేశ్వరం, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, వెంకటాపురం తండా "గ్రామకంఠం" రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న, 185.00 చదరపు గజాల విస్తీర్ణంలో 695.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో కూడిన ఆర్.సి.సి రూఫ్, పిటిఐఎన్ నం. 328175801419, ఇ.నం. 15-117 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మూడావత్ చంటి ఇల్లు, దక్షిణం: మూడావత్ శక్రు ఇల్లు, తూర్పు: సి.సి రోడ్డు, పడమర: మెగ్గికి చెందిన భూమి.	14-సెప్టెంబర్-26, లాంఛనప్రాయ 20-అక్టోబర్-26 నాటికి మొత్తం బకాయి రూ. 1231303/-	రూ.2233350/- బయానా డిపాజిట్ (ఇఎండి) రూ.223335/-

ఇఎండి డిపాజిట్ ప్రదేశం:- శ్రీ కొరిమెర్ల వెంకట పెంచల కళ్యాణ్ కుమార్, 8885557405, డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరావీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ. వేలం ప్రదేశం: డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరారా వీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ.

రుణ ఖాతా నెంబరు / ఏపి నెంబరు మరియు రుణగ్రహీత(ల) / సహ-రుణగ్రహీత (ల) గ్యారంటార్ (ల) పేరు	13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ	స్వాధీనత తేది మరియు రకం	రిజర్వు ధర
LAHYVLLONS00000 5077590 & LAHYCLLONS 000005055759 / AP-10188376 & AP-10131290 , యాంబ లక్ష్మి యాంబ వెంకటేశం	12-జనవరి-26/ రూ.1532028/- బిడ్ పెంపు మొత్తం రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)	ఇ.నెం.5-89/పార్ట్, పద్మా నగర్ కాలనీ, భూదాన్ పోచంపల్లి గ్రామం మరియు మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ-508284	11-మే-26, లాంఛనప్రాయ 20-అక్టోబర్-26 నాటికి మొత్తం బకాయి రూ. 1794293/-	రూ.2799171/- బయానా డిపాజిట్ (ఇఎండి) రూ.279917/-

ఇఎండి డిపాజిట్ ప్రదేశం:- శ్రీ కొరిమెర్ల వెంకట పెంచల కళ్యాణ్ కుమార్, 8885557405, డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరావీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ. వేలం ప్రదేశం: డి.నెం.5-4-134/ఎ, 2వ అంతస్తు, జెబి ప్లాజా, బాగ్ పయరారా వీధి, యాక్సిస్ బ్యాంక్ పైన, ప్రకాశం బజార్, నల్గొండ.

తనిఖీ తేది మరియు సమయం:	ఇఎండి డిపాజిట్‌కు ఆఖరి తేది:	వేలం తేది మరియు సమయం:
27-నవంబర్-26 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.	28-నవంబర్-26 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.	30-నవంబర్-26 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.

చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరున డ్రాఫ్ట్, ఆర్‌టిజిఎస్, నెఫ్ట్ ద్వారా జరపవలెను.

ఇండియా కూటమి ర్యాలీకి అనుమతి ఉపసంహరించలేదు

నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో జరిగే సభపై పోలీసుల స్పష్టీకరణ

భద్రత కోసం 3,500 మంది సిబ్బంది.. 200కు పైగా సీసీటీవీ కెమెరాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27: ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న ఇండియా కూటమి నిర్వహించనున్న ర్యాలీకి అనుమతిని ఉపసంహరించలేదని ఢిల్లీ పోలీసులు మంగళవారం స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించిన నేపథ్యంలో పోలీసులు వివరణ ఇచ్చారు. శాంతిభద్రతల పరంగా నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) జారీ చేశామని, భద్రత కోసం సుమారు 3,500 మంది సిబ్బందిని మోహరించడంతో పాటు 200కు పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ర్యాలీ జరిగే ప్రాంగణాన్ని జనసమూహ నియంత్రణ కోసం 14 జోన్లుగా విభజించారు. ఒక్కో జోన్ బాధ్యతను ఏసీపీ స్థాయి అధికారి పర్యవేక్షించనున్నారు. రెండు జోన్లను అదనపు డీసీపీ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు. భద్రత కోసం రిజర్వు బలగాలకు చెందిన 10 కంపెనీలను కూడా సిద్ధం చేశారు. సీసీటీవీ కెమెరాలతో పాటు సిబ్బంది ధరించే కెమెరాలు, నిఘా పరికరాలతో కూడిన వాహనాల ద్వారా పర్యవేక్షణ చేపట్టనున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జి మనీశ్ ఛత్రాత్‌కు అక్టోబర్ 17న పంపిన లేఖలో పోలీసులు అనుమతికి సంబంధించిన షరతులను వివరించారు. రామ్‌లీలా మైదానాన్ని అక్టోబర్ 25 నుంచి నవంబర్ 3 వరకు కేటాయించాలని కాంగ్రెస్ కోరగా.. నవంబర్ 1న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ర్యాలీ నిర్వహించేందుకు ఎన్‌ఓసీ ఇచ్చారు. అయితే, స్థల యాజమాన్య సంస్థ నుంచి ముందస్తు అనుమతి పొందడంతో పాటు నిర్దేశించిన నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రాంగణంలోని కీలక ప్రాంతాల్లో హైడెఫినిషన్ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వాటి పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం, తగినంత మంది వాలంటీర్లను నియమించడం నిర్వాహకుల బాధ్యతలని పోలీసులు పేర్కొన్నారు. తాగునీరు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాయంత్రం 5 గంటల్లోగా సభ ముగించి, పాల్గొన్నవారు ప్రాంగణం నుంచి వెళ్లిపోయేలా చూడాలని, రాత్రి బసకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రాంతాల్లోనే నిలపాలని, అవాంఛనీయ ప్రవర్తనకు, మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రసంగాలకు తావివ్వకూడదని ఆదేశించారు. ఆహ్వానితులు, వాలంటీర్ల జాబితాతో పాటు నిమిషాల వారీ కార్యక్రమ వివరాలు, బస్సుల రిజిస్ట్రేషన్ నంబర్లను పోలీసులకు అందించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతిని రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో ప్రతిపక్షాలు చేపట్టిన ఉద్యమంలో భాగంగా నవంబర్ 1న ఈ ర్యాలీ జరగనుంది. ఎన్నికల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని ఆరోపిస్తున్న కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ర్యాలీ సజావుగా జరిగేలా నిర్వాహకులు, ట్రాఫిక్ పోలీసులు, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు.